జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏజెన్సీ కరస్పాండెంట్ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | శనివారం 14 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 109 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

## కరీంనగర్‌లోని లోయర్ మానేర్ డ్యామ్‌లో అడుగంటిన నీరు

## పది రోజుల్లోనే అడుగు మేర తగ్గిన నాగార్జునసాగర్ నీటిమట్టం

## కడెం ప్రాజెక్టులో 4.70 టీఎంసీలకు.. ఉన్నది 2.01 టీఎంసీలే

## శ్రీశైలం, శ్రీరాంసాగర్, నిజాంసాగర్‌లో సగానికి పడిపోయిన నీటి నిల్వలు

## వ్యవసాయానికి సాగునీరు బంద్.. తాగునీటి అవసరాలకే సరఫరా రానున్న వేసవిలో నీటి కష్టాలు తప్పవా?

# తగ్గిపోతున్న నీటి నిల్వలు



**వికారాబాద్**

రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. గోదావరి, కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లోని రిజర్వాయర్లలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నీటి నిల్వలు భారీగా తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో పంటలకు సాగునీరు కాదు.. వచ్చే వేసవిలో తాగునీటి భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, సింగూరు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు గణనీయంగా పడిపోయాయి. ఇప్పటికే పంటల సాగుకు నీటి సరఫరాను ప్రభుత్వం నిలిపివేసింది. కేవలం తాగునీటి అవసరాలకే ప్రస్తుతం ఉన్న నీటిని వినియోగించుకోవాలని చెబుతున్నా, వచ్చే వేసవి నాటికి కూడా ప్రస్తుతం ఉన్న నీరు సరిపోయే పరిస్థితి లేదు.

**11 ప్రాజెక్టుల పరిధిలో 55.2 శాతం నీటి లోటు**

రాష్ట్రంలోని 11 ప్రధాన ప్రాజెక్టులకు సంబంధించి నీటి పారుదల శాఖ లెక్కల ప్రకారమే గురువారం నాటికి 55.2 శాతం నీటిలోటు ఉంది. వాటిల్లో మొత్తం 729.50 టీఎంసీల నిల్వ సామర్థ్యం కాగా, ప్రస్తుతం 326.59 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. గతేడాది నవంబరు 12న ఆయా ప్రాజెక్టుల్లో 694.61 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అంటే గతేడాది కంటే ఈ ఏడాది 368.02 టీఎంసీల నీరు తక్కువగా ఉంది. గతేడాదితో పోలిస్తే ప్రస్తుత నిల్వలు 53 శాతం తక్కువగా ఉన్నాయి. మొత్తం సామర్థ్యంలో 44.8 శాతం నీరు మాత్రమే నిల్వ ఉంది.

కృష్ణానది పరీవాహక ప్రాంతంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల ప్రాజెక్టుల్లో నీటి లోటు భారీగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టులో 49.75 టీఎంసీల నీరు మాత్రమే ఉంది.డెడ్ స్టోరేజీ కంటే దిగువకు నీటి నిల్వలు పడిపోయాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 179.49 టీఎంసీలే ఉన్నాయి. గతేడాది ఇదే సమయంలో 305.75 టీఎంసీలు ఉండగా, ఇప్పుడు 126.26 టీఎంసీల లోటు ఏర్పడింది. ప్రస్తుత నిల్వ సామర్థ్యంలో 57.5 శాతం మాత్రమే. ఈనెల 2వ తేదీన 536.70 అడుగుల నీరు ఉండగా, గురువారం నాటికి 535.70 అడుగులకు పడిపోయాయి. అంటే పది రోజుల్లో ఒక అడుగు మేర నీరు తగ్గిపోతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే 510 అడుగుల డెడ్ స్టోరేజీకి పడిపోయే పరిస్థితి ఎంతో దూరంలో లేదు.

## కొత్తూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా



### ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం మున్సిపల్ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో నర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, పలువురు నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ లతో కలిసి కుమ్మరిగూడలో శ్రీశక్తి భవన నిర్మాణానికి భూమి పూజ, ఇందిరమ్మ ఇళ్లు, పట్టణ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు.

## గ్రామ గ్రామాన ఎమ్మెల్యే శంకరుడి పరుగులు..

**అభివృద్ధి పనులకు శ్రీకారం..ప్రజల ఆశయాల సాధనకు మరో ముందడుగు**

**12 గంటల నిర్విరామ పర్యటన..**

**10 గ్రామాలలో వివిధ ప్రాంతాలలో అభివృద్ధికి శ్రీకారం!**

**ప్రజల మధ్యే ఎమ్మెల్యే.. పల్లెల ప్రగతే లక్ష్యంగా వీర్లపల్లి శంకర్!**

**12 గంటల పాటు అభివృద్ధి బాటలో ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**ఉదయం 7 నుంచి సాయంత్రం 7 వరకు గ్రామాల్లోనే పర్యటన..**

**ఒకే రోజు 10 గ్రామాలు, వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పల్లెపల్లెలో ఘన స్వాగతాలు..**

**ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు, రోడ్లు, డ్రైనేజీలు, భవనాలకు శంకుస్థాపనలు**

**ఎస్.బి పల్లి మరియు సిద్ధాపూర్ గ్రామాల్లో శంకరుడికి ఘన స్వాగతం**



**కొత్తూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అలుపెరుగని పర్యటన సాగించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఆయన పర్యటన సాయంత్రం 7 గంటల వరకు ఏకధాటిగా 12 గంటల పాటు ఆయా గ్రామాలు వివిధ ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటన సుడిగాలి పర్యటనలా కొనసాగింది. పొద్దున్నే ఉదయం ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామ పరిధిలోని గౌరికుంట తండాలో ఉదయం 7 గంటలకే గిరిజన దంపతుల ఇంటికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వరి నూతన ఇందిరమ్మ ఇంటిని ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు వారికి సొంత తోబుట్టున వస్త్రాలు అందజేశారు.

## సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

### ప్రజాప్రతినిధులు, అధికారులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచన

### జిల్లా పరిషత్ నూతన భవనంలో అభివృద్ధి పనులకు శ్రీకారం






### నక్సల్స్ రహిత భారత్' దిశగా సాగుతున్న ప్రయత్నాలపై భద్రాద్రి కొత్తగూడెంలో పీఐబీ హైదరాబాద్ ఆధ్వర్యంలో వార్తాలాప్

### వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టే వ్యూహాలు.. లొంగిపోయిన నక్సల్స్ కోసం పునరావాస చర్యలపై ఐపీఎస్ అధికారిణి శ్రీమతి సీహెచ్. సింధు శర్మ విశ్లేషణ

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాకే ఇంటర్ విలీనంపై ఆలోచించాలి!

## కార్పొరేట్ పాఠశాలలకు కళ్లెం వేయాలి.. విద్యావేత్తల కమిటీతో సమగ్ర అధ్యయనం చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ

**అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే విషయంలో ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ డిమాండ్ చేశారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించిన తర్వాతే ఇంటర్ విద్య విలీనంపై ఆలోచించాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. ప్రభుత్వం సీనియర్ సెకండరీ విద్యా విధానాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో, దాని సాధ్యాసాధ్యాలపై ఉన్నత విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులు, విద్యారంగ నిపుణులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సమగ్రంగా అధ్యయనం చేయించాలని కోరారు. కమిటీ నివేదిక సమర్పించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

**ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం**

కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు కళ్లెం వేయకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇంటర్ విద్యను పాఠశాలల్లో విలీనం చేయాలనుకోవడం సరికాదని రవీంద్ర చారీ పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని కొన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నేటికీ విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యాబోధన కొనసాగించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నమ్ముకొని చేరిన విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన అందకపోతే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల వైపు చూసేందుకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించే పరిస్థితి దాపురిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు కేవలం మాటలకే పరిమితం అవుతున్నాయి, ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకే సరిపడా బోధనా సిబ్బందిని సమకూర్చలేని పరిస్థితుల్లో, కొత్తగా ఇంటర్ విద్యను కూడా పాఠశాలల్లోకి తీసుకొచ్చి అదనపు తరగతులకు అవసరమైన అధ్యాపకులను ఎలా నియమిస్తారనేది కోటి డాలర్ల ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించకుండా విద్యావిధానంలో మార్పులు తీసుకురావడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

**ముందు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి**

కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులు, విద్యార్థుల్లో విశ్వాసం పెంచేలా



నాణ్యమైన విద్య, తగిన సిబ్బంది, మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థుల డ్రాపౌట్లకు పాలకుల నిర్లక్ష్యం, ప్రభుత్వ విద్యారంగంపై చూపుతున్న చిన్నచూపే ప్రధాన కారణమని విమర్శించారు. పదకొండో తరగతికి బోర్డు పరీక్షలు నిర్వహించడమే విద్యారంగ సమస్యలకు పరిష్కారం కాదన్నారు. తొందరపాటు నిర్ణయాలతో పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయులను నియమించి, కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించిన తర్వాతే ఇంటర్ విద్య విలీనంపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నార్సింగి సర్కిల్-45లో 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభం

మొదటి రోజు లక్ష్మీప్రియ కాలనీ, హనుమాన్ నగర్‌లో విస్తృత తనిఖీలు

పాల్గొన్న అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి





**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్-45 పరిధిలో 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభమైంది. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు నార్సింగి పరిధిలోని లక్ష్మీప్రియ కాలనీ మరియు హనుమాన్ నగర్ ప్రాంతాలను అధికారులు సందర్శించారు. పేరుకుపోయిన చెత్త, చెత్త పేరుకుపోయే ప్రదేశాలుమరియు ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని,జివిపిలు మరియు ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి అధికారులు సూచనలు చేశారు.ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా అందించి పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

# తుమ్మిడికుంట తరహాలో పీరంచెరువును అభివృద్ధి చేయాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాంగ్రెస్ నాయకుడు హరిష్ గౌడ్ విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్



**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ జంట నగరాల్లో హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరించబడిన నల్లచెరువు, సున్నం చెరువు, తుమ్మిడికుంట తరహాలోనే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం, జిఎస్ఎంసి 123వ డివిజన్ హైదర్షాకోట్ పరిధిలోని పీరంచెరువును కూడా అభివృద్ధి చేయాలని కోరుతూ శుక్రవారం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌ను నల్లగొప్పుల హరిష్ గౌడ్ కలిసి విజ్ఞప్తి చేశారు. పీరంచెరువు ప్రస్తుతం మురుగునీరు చేరడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని, మరోవైపు చెరువు భూములు ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చెరువులో పేరుకుపోయిన మురుగునీరు, వ్యర్థాలను తొలగించి, చెరువు పరిధిలోని ఆక్రమణలను అరికట్టి, పూడికతీత పనులు చేపట్టి పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పచ్చదనం, పార్కులు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే పీరంచెరువును స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# కొత్తూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా







## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం మున్సిపల్ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో నర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, పలువురు నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ లతో కలిసి కుమ్మరిగూడలో శ్రీశక్తి భవన నిర్మాణానికి భూమి పూజ, ఇందిరమ్మ ఇళ్లు, పట్టణ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ బిడ్డగా రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. నగర అభివృద్ధి నిధులు రూ.80 లక్షల వ్యయంతో ప్లే గ్రౌండ్‌ను అభివృద్ధి ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇప్పటికే కొత్తూరులో 35 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించామని, కొత్తూరు తండాలో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులకు బాధ్యతలు అప్పగించానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఒక్క నిమిషం కూడా వృథా చేయకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన గీత కార్మికులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందించే కార్యక్రమం కొనసాగుతోందని, రానున్న రోజుల్లో వృద్ధాప్య పెన్షన్ల విషయంలోనూ అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు కుటుంబంలో జన్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల కష్టాలు తెలుసని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా జరగాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అందరి సహకారంతో కొత్తూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రకటించారు. కొత్తూరు, షాద్‌నగర్ మున్సిపాలిటీల అభివృద్ధికి సుమారు రూ.100 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి పట్టణాల రూపురేఖలు మార్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగదేవతను పూజిస్తే సర్వదోషాలు తొలగిపోతాయి

కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, నవంబర్ 13.(ప్రజా జ్యోతి):** నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజిస్తే సర్వదోషాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలుగుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ అన్నారు.నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన నాగ ప్రతిమల పూజా కార్యక్రమంలో జంపన ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. కార్తీక మాసంలో వచ్చే తొలి పండుగ నాగుల చవితి ఎంతో విశిష్టమైనదని అన్నారు. ఈ పవిత్రమైన రోజున నాగదేవతను భక్తితో పూజించడం వల్ల కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయి, ఆలయ కమిటీ సభ్యుడు పుట్టి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైవుర్ పనులను పరిశీలించిన పి ఎస్ సి చైర్మన్ గాంధీ సీఎం సి కమిషనర్ జి సృజన

**శేరిలింగంపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు రూ.530.00 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించబోయే 6 లేన్ బై డైరెక్షనల్ , 1790 మీటర్ ల పొడవు ఫ్లై ఓవర్,24 మీటర్ల వెడల్పు హఫీజ్ పెట్ నుండి మియాపూర్ వరకు 3 లెన్ యుఎన్ఐ డైరెక్షనల్ అండర్ పాస్,బాచుపల్లి నుండి ఆల్విన్ చౌరస్తా వరకు 3 లెన్ యుఎన్ఐ డైరెక్షనల్ అండర్ పాస్ ఫ్లై ఓవర్ నిర్మాణము పనులలో భాగంగా ఇంద్రారెడ్డి ఆల్విన్ చౌరస్తా నుండి హఫీజ్పేట్ వైపు నిర్మించబోయే అండర్ పాస్,రోడ్డు విస్తరణ పనుల కై తీసుకోవాల్సిన చర్యల పై సిఎంసి కమిషనర్ సృజన ఐఏఎస్,జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలెంపాటి డీసీలు శ్రీనివాస్,బాలకృష్ణ, సిసిపి వెంకన్న,సిఎంసి ప్రాజెక్ట్స్,టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... హై టెక్-సిటీ ప్రాజెక్టులో భాగంగా ఆల్విన్ చౌరస్తా నుండి హఫీజ్‌పేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు ప్రతిపాదించిన 200 అడుగుల రహదారి నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే ఆస్తులను కూడా అధికారులు పరిశీలించారు.ప్రతిపాదిత రహదారి వెడల్పును 200 అడుగుల నుంచి 160 అడుగులకు తగ్గించే అంశంపై సాధ్య సాధ్యల పై చర్చించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.





సవరించిన రహదారి అలైన్‌మెంట్ ప్రకారం టౌన్ ప్లానింగ్,ఇంజినీరింగ్ విభాగాల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి,ప్రభావిత ఆస్తుల యజమానులకు నవంబర్ 15, 2026 లోపు నోటీసులు అధికారులు జారీ చేయాలని ఆదేశించారు.అదేవిధంగా,ప్రతిపాదిత మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన చేపట్టేందుకు వెహికల్ అండర్ పాస్ భాగం వరకు భూసేకరణ ప్రక్రియను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులకు సూచించారు.ప్రజా అవసరాల దృష్ట్యా ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని,నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా,ట్రాఫిక్ రహిత సమాజం కోసం,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరుగుతుంది అని,ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని, ప్రతి ఒక్కరు సహకరించాలని,,రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ట్రాఫిక్ కష్టాలు తప్పునని,సమయం,ఇంధనం ఆదా అవునని ,ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిఈ శ్రీలక్ష్మి,ఈఈ గోపాల్ డిఈ వరుణ్,టౌన్ ప్లానింగ్ ఏసిపి సుష్మా,డిఈ శ్రీదేవి , ఏఈ ప్రతాప్ నాయకులు,కార్యకర్తలు ఇంద్రారెడ్డి రెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ఘనంగా శ్రీరాములు జన్మదిన వేడుకలు

మణికొండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరాములు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీరాములు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రీరాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం

మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**ఉప్పల్,నవంబర్ 13,(ప్రజాజ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీ నివాసి మంచినీళ్ళ ధనలక్ష్మి వైఫ్ ఆఫ్ సత్యం కి మోకాళ్ళ ఆపరేషన్ కొరకై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 75,000/- రూపాయల ఎల్ ఓ సి నీ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్వయంగా ధనలక్ష్మి ఇంటికి వెళ్లి వారికి ఎల్ ఓ సి నీ అందజేయడం జరిగింది .అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ధనలక్ష్మి తో వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి ఆపరేషన్ నిమిత్తం కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అదేవిధంగా అడిగిన వెంటనే ఎల్ఓసిని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజు కు ధనలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు


## డాక్టర్ దామె రాజారెడ్డిని సత్కరించిన బి.నర్సింగరావు

**హైదరాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ సినీ దర్శకులు, గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.నర్సింగరావు ప్రముఖ వైద్య నిపుణుడు, డా.దామె రాజారెడ్డిని పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. వైద్యరంగంలో అంతర్జాతీయ గుర్తింపు పొందడంతోపాటు, 88 ఏళ్ల వయస్సులోనూ చరిత్ర, నాణేల పరిశోధన రంగాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను ఈ సందర్భంగా అభినందించారు. ఉపన్యాసం అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో తెలంగాణ ప్రాచీన చరిత్ర, నాణేల పరిశోధన, పురావస్తు సంపద పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. పురావస్తు ప్రదేశాల సంరక్షణ, శాస్త్రీయ తవ్వకాలు, నాణేల డాక్యుమెంటేషన్, మ్యూజియంల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారత పురావస్తు సర్వేక్షణ సంస్థ హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన డా.రోహిణి, భారత భూగర్భ సర్వేక్షణ సంస్థ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వేణుగోపాల్, శ్రీరామోజు హరగోపాల్, చరిత్ర పరిశోధకులు డా.ద్యావనపల్లి సత్యనారాయణ, భద్ర గిరీష్, శ్యాంసుందర్, శోభాసింగ్, కోటేశ్వర్, కేశవ, రాజశేఖర్, ధనంజయ్య, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ మేనేజర్ సయ్యద్ కైజర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నుంచి అబుదాబి టి10 వరకు..

**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** అమరావతి రాయల్స్‌తో ప్రారంభమైన ప్రయాణం.. ఇప్పుడు ఎమిరేట్స్ ఈగల్స్ యాజమాన్యంలో భాగస్వామ్యం -- అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఫ్రాంచైజీని నిర్మించడమే లక్ష్యం. పారిశ్రామికవేత్త అన్నం సతీష్ ప్రభాకర్‌కు క్రికెట్ అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు. అది ఆయనకు ఎంతో ఇష్టమైన అభిరుచి, అలాగే ఒక గొప్ప విజన్. క్రికెట్‌పై ఉన్న ఆసక్తిని ఒక బలమైన వ్యాపార, క్రీడా వేదికగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆయన ప్రయాణం ప్రారంభమైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అందించిన ప్రోత్సాహం, వేదికతో ఆయన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లో అమరావతి రాయల్స్ ఫ్రాంచైజీ ద్వారా ప్రొఫెషనల్ ఫ్రాంచైజీ క్రికెట్ రంగంలోకి అడుగుపెట్టారు. దేశీయ స్థాయిలో ప్రారంభమైన ఈ ప్రయాణం క్రమంగా మరింత విస్తృతమైన లక్ష్యంగా మారింది. భారతదేశంలోని రాష్ట్ర స్థాయి క్రికెట్ ఫ్రాంచైజీ అనుభవాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లాలనే ఆయన ఆశయం ఇప్పుడు అబుదాబి ుT10 లీగ్‌లో ఎమిరేట్స్ ఈగల్స్ యాజమాన్యంలో భాగస్వామ్యం ద్వారా సాకారమైంది. ఇది భారతదేశంలోని రాష్ట్ర స్థాయి క్రికెట్ ఫ్రాంచైజీ నుంచి యూఏఈలోని అంతర్జాతీయ క్రికెట్ వేదిక వరకు ఆయన ఎదుగుదలను సూచించే కీలక పరిణామం.



## శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీకి శుభాకాంక్షలు

కాంగ్రెస్ యువ నాయకులు ఆకారం అరుణ్ పటేల్



**ఉప్పల్, నవంబర్ 13,(ప్రజాజ్యోతి):** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను యువ నాయకుడు, ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కలిసి, వారికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కంది అగిరెడ్డి , అధ్యక్షులు గదె సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి ఎమ్మాడి సత్యనారాయణ , కోశాధికారి పి.శ్యామేశ్వర్ రావు తో పాటు సలహాదారులు , ఉపాధ్యక్షులు ఆర్గనైజింగ్ సెక్రెటరీలు ఇతర కార్యవర్గ సభ్యులను సత్కరించి కాలనీ అభివృద్ధిపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తరపున తమ సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని తక్షణమే పరిష్కరిస్తామని ఆకారపు అరుణ్ పటేల్ వారికి మాట ఇవ్వడం జరిగింది.

## రూ.9 లక్షల నిధులతో వాటర్ లైన్ పనులకు శంకుస్థాపన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** చర్లపల్లి డివిజన్ పరిధిలోని న్యూ విరాట్ నగర్‌లో స్థానిక ప్రజల సౌకర్యార్థం రూ. 9 లక్షల నిధులతో చేపట్టనున్న వాటర్ లైన్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు,నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల పనులు చేపడుతున్నామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## డా. ఏఎస్ రావు నగర్‌లో పార్కులు, క్రీడా సదుపాయాల అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన





**ఉప్పల్,నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గం డా. ఏఎస్ రావు నగర్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, చిన్నారులకు ఆటస్థలాలు, యువతకు వ్యాయామ సదుపాయాలు అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మొత్తం రూ. 1.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

**చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు:**
థీమ్ పార్క్ -- ఓపెన్ జిమ్,
ఈపిడిఎం ఫ్లోరింగ్ -- రూ. 17.50 లక్షలు.
ూ××జ గ్రౌండ్ -- ఓపెన్ జిమ్, చైన్ లింక్ ఫెన్సింగ్ -- రూ. 36 లక్షలు.
హాస్స్ అవెన్యూ పార్క్ -- ఓపెన్ జిమ్, చిన్నారుల ఆట పరికరాలు, కాంపౌండ్ వాల్ గ్రిల్ -- రూ. 23 లక్షలు.విరాట్ నగర్ కాలనీ -- వాకింగ్ పాత్‌వే, ఆట పరికరాలు -- రూ. 6.50 లక్షలు.
శ్రీనగర్ కాలనీ పార్క్ -- ఓపెన్ జిమ్, చిన్నారుల ఆట పరికరాలు -- రూ. 22.50 లక్షలు.
బీజేఆర్ కాలనీ -- బీజేఆర్ జంక్షన్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు సీసీ రోడ్డు నిర్మాణం -- రూ. 40 లక్షలు.ఈ అభివృద్ధి పనుల ద్వారా స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, వ్యాయామ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. చిన్నారులకు సురక్షితమైన ఆట స్థలాలు కల్పించడంతో పాటు కాలనీల్లో రహదారి సదుపాయాలు మెరుగుపడనున్నాయి.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో 619 మందికి నూతన పింఛన్లు..నేడు ఆమనగల్లులో పంపిణీ

ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తలకొండపల్లి మండలంలోని 619 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తూ నూతన పింఛన్లు మంజూరు చేసింది.తలకొండపల్లి మండలంలో మంజూరైన నూతన పింఛన్లను నేడు పంపిణీ చేయనున్నారు.దీంతో 619 కుటుంబాల్లో ఆనందం నెలకొంది.ఆమనగల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో నేడు ఉదయం 9:30 గంటలకు ఈ పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేయనున్నారు.పింఛన్ కోసం ఎదురుచూసిన వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యాంగులకు ఇది ఎంతో భరోసా కల్పించనుంది.పింఛన్ మంజూరైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని,గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు,ప్రజాప్రతినిధులు,నూతన లబ్ధిదారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో సీతారామమ్మ కోరారు.

## ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో ఓటు హక్కు ప్రాధాన్యత పై వివిధ పోటీలు

ఎలక్ట్రోరల్ లిటరసిక్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత పై వ్యాసరచన పోటీ



**ఉప్పల్, నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** ఓటుహక్కు ప్రాధాన్యతపై వివిధ పోటీలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ (ఎన్నికల అక్షరాస్యతా సంఘం) ఆధ్వర్యంలో ఓటుహక్కు ప్రాధాన్యతపై వ్యాసరచన, ఎన్నికల ప్రక్రియపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ పర్యవేక్షించగా, ఇ.ఎల్.సి సమన్వయ కర్త, రాజనీతి శాస్త్ర సహాయాచార్యులు పి.విజయ్ కుమార్, సభ్యులు డా.ఎన్. రాజశ్రీ, జె.విశ్వనాథ్ కుమార్, డా.పి.వెంకటేశ్వర్లు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ "ప్రజాస్వామ్యంలో ఓటు అనేది పౌరుడి ఆత్మగౌరవానికి ప్రతీక. దానిని ఎప్పుడూ అమ్ముకోకూడదు." అన్నారు. "రాజనీతి శాస్త్ర సహాయాచార్యులు పి.విజయ్ కుమార్ మాట్లాడుతూ "ప్రజాస్వామ్య భవిష్యత్తు కేవలం ఓటర్ల చేతుల్లోనే ఉంది. ఓటు వేయని వారు తమ భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టినట్లే." అని వ్యాఖ్యానించారు. "ఓటు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి పవిత్రమైన బాధ్యత." అని వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## కులవృత్తులను సంరక్షించుకుందాం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరులో వావ్ సెలూన్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్





**కొత్తూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** కులవృత్తులను సంరక్షించుకుందాం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీలోని పెంజర్ల రోడ్ లో ప్రోపరేటర్ విమల్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వావ్ సెలూన్ షాప్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అధునాతన టెక్నాలజీతో వావ్ సెలూన్ ఏర్పాటు చేసిన విమల్ బాబును ఎమ్మెల్యే అభినందించారు. మెరుగైన సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్ గౌడ్, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మహేష్ గౌడ్,భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా టూర్, మానిటరింగ్ కన్వీనర్‌గా బొంగు రఘు గౌడ్




**ఎల్బీనగర్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ టూర్, మానిటరింగ్ కన్వీనర్‌గా బొంగు రఘు గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్కెం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బొల్గము యస్పాల్ గౌడ్, బండారి భాస్కర్‌తో పాటు రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులకు రఘు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## "రూ.85 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన

**ఎల్బీనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)**



బి.ఎన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల వద్ద రూ.85 లక్షల నిధులతో నూతన అంగన్‌వాడీ భవనం, ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి విద్యా ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మనోజ్, సతీష్ చౌదరి, మహేష్, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రావు, నరేష్, రాజు యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను అరికట్టాలి

రెవెన్యూ నష్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

సైబరాబాద్ డిప్యూటి కమిషనర్ జె.హరికిషన్



**శేరిలింగంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** డ్రగ్స్, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను నివారించడానికి ఎక్సైజ్ యంత్రాంగం నిఘా పెంచాలని సైబరాబాద్ డిప్యూటి కమిషనర్ జె.హరికిషన్ అన్నారు.ఆబ్కారీ భవన్ డీసీ కార్యాలయంలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కొత్త బార్ల లైసన్సీదారుతో పనులు పూర్తి చేయించి, బార్లకు సంబంధించిన గ్యారెంటీలను కట్టించే విధంగా చర్యలు చేపట్టాలని,ఏ 4 షాప్స్‌కు సంబంధించి లైసన్స్ ఫీజులకు త్వరితగతిన కట్టించాలని సీఐలను,ఈఎస్‌లను అదేశించారు.ఎక్సైజ్ శాఖ ఆదాయానికి నష్టం కలించే వాటిని గుర్తించాలని, వాటిని అరికట్టడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అదేశించారు.వివిధ రూపాల్లో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను రాకుండా అడ్డుకోవాలని, ఈవెంట్ పర్మిషన్లు తీసుకొని ఎన్‌డీపీఎల్ మద్యం వినియోగంపై తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యల చేపట్టాలని అన్నారు.మరో పక్క లైసన్సీలు నిబంధనల మేరకు మద్యం అమ్మకాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాసరెడ్డి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ఈఎస్‌లు పి.ప్రవీణ్, వై. రాధాకృష్ణారెడ్డి తోపాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కెమిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి సమస్యలను వివరించిన మేడ్చల్ జిల్లా కెమిస్టుల ప్రతినిధులు,మేడ్చల్ జిల్లా అసోసియేషన్ పరిధిలోని కెమిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసి వినతిపత్రం అందజేసి, సమస్యలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా పరిధిలోని కెమిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, సంబంధిత శాఖల నుంచి ఎదురవుతున్న ఆచరణాత్మక ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కెమిస్టుల సమస్యలను పరిష్కరించేందు కు ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని ప్రతినిధి బృందం కోరింది.కెమిస్టుల సమస్యలను మంత్రి కి వివరించడంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని, వారి తరఫున సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందిస్తూ, కెమిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, త్వరలోనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కెమిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చూపిన చొరవ పట్ల మేడ్చల్ జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ శర్మ కార్యదర్శి లేగ తిరుమల రెడ్డి కోశాధికారి నాగరాజు, వివిధ ప్రాంతాలకు చెందిన జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.కెమిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగుతూ, ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# దుండిగల్ సర్కిల్‌లో వైద్య సేవలు కుంటుపాటు -- 20 రోజులుగా చిన్నారులకు నిలిచిన టీకాలు: నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి )** 120 మంది ఆరోగ్య సిబ్బందిలో కేవలం నలుగురే పర్మినెంట్ ఉద్యోగులు! పది మంది పర్మినెంట్ ఏఎన్ఎంలను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంతో కాంట్రాక్ట్ సిబ్బందిపైనే వైద్య సేవల భారం -- ప్రభుత్వ నిర్లక్ష్యంపై భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఖండన.ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం, ప్రజలకు కనీస వైద్య సేవలు అందించడంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్‌లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కొరత, ఉద్యోగుల సమస్యలు, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజారోగ్య సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దుండిగల్ సర్కిల్‌లో గతంలో పది మంది పర్మినెంట్ ఏఎన్ఎంలు విధులు నిర్వహించేవారని, వారందరినీ హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఇతర రూరల్ ప్రాంతాలకు బదిలీ చేయడంతో స్థానికంగా పర్మినెంట్ సిబ్బంది కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం దుండిగల్ సర్కిల్ పరిధిలో మొత్తం సుమారు 120 మంది ఆరోగ్య సిబ్బంది పనిచేస్తుండగా, వారిలో కేవలం నలుగురు మాత్రమే పర్మినెంట్ ఉద్యోగులు ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని పేర్కొన్నారు. మిగిలిన సిబ్బందిలో ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆయాలు తదితర కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందేనని తెలిపారు.ఒక ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో 120 మంది సిబ్బందికి కేవలం నలుగురే పర్మినెంట్ ఉద్యోగులు ఉండటం, మిగిలిన వైద్య సేవలన్నీ కాంట్రాక్ట్ సిబ్బందిపై ఆధారపడే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమని ఆయన అన్నారు. పర్మినెంట్ ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేసి, వారి స్థానాల్లో తగిన శాశ్వత నియామకాలు చేపట్టకపోవడం వల్ల స్థానిక వైద్య ఆరోగ్య వ్యవస్థలో అనేక పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు.ఇదిలా ఉండగా, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆయాలు తదితర ఆరోగ్య సిబ్బంది తమ వేతనాల పెంపు, ఉద్యోగాల క్రమబద్ధీకరణ, ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవడంతో పాటు, వైద్య సేవలు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయకపోవడంతో పలు పీహెచ్‌సీ కేంద్రాలు మూతపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది ఆందోళనల కారణంగా ప్రజలకు అందాల్సిన సాధారణ వైద్య సేవలు సైతం నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల ప్రభావం ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై పడుతోందని తెలిపారు. గత 20 రోజులుగా పలు పీహెచ్‌సీ కేంద్రాల్లో చిన్నారులకు నిర్దీత షెడ్యూల్ ప్రకారం అందించాల్సిన టీకాల కార్యక్రమం నిలిచిపోయిందని, పిల్లలకు టీకాలు వేయించేందుకు ఆసుపత్రులకు వెళ్తున్న తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత కీలకమైన టీకాల కార్యక్రమం ఇలా నిలిచిపోవడం బాధాకరమని, ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అదే సమయంలో ప్రజలకు అందాల్సిన వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరైన విధానం కాదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానికంగా అవసరమైన పర్మినెంట్ వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. మొత్తం 120 మంది సిబ్బందిలో కేవలం నలుగురే పర్మినెంట్ ఉద్యోగులుగా ఉన్న పరిస్థితిని సరిదిద్ది, వైద్య ఆరోగ్య శాఖలో శాశ్వత సిబ్బంది సంఖ్యను పెంచాలని కోరారు. అలాగే ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందితో ఉన్నతాధికారులు వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపాలని, అప్పటివరకు ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటు చేసి పీహెచ్‌సీ కేంద్రాలను నిరంతరాయంగా నిర్వహించాలని, చిన్నారులకు పెండింగ్‌లో ఉన్న టీకాలను వెంటనే అందించేలా ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హెచ్‌ఎంటీ నగర్, నాచారం డివిజన్లలో క్రైస్తవ చర్చిల అసోసియేషన్ల ఏర్పాటు



## నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**ఉప్పల్, నవంబర్ 13,(ప్రజాజ్యోతి):** హెచ్‌ఎంటీ నగర్ మరియు నాచారం డివిజన్ల పరిధిలోని క్రైస్తవ చర్చిలను సమన్వయం చేస్తూ రెండు చర్చిల అసోసియేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన పాలకమండలి సభ్యులతో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మరియు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కోశాధికారులు మరియు సలహాదారులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు

డివిజన్ 22- హెచ్‌ఎంటి నగర్ , రాఘవేంద్ర నగర్

**నూతన పాలకమండలి:**

అధ్యక్షులు: కుమ్మరి సామ్సన్

ఉపాధ్యక్షులు: స్వామి సూర్పంగ

ప్రధాన కార్యదర్శి: కట్ట నీరజ

సంయుక్త కార్యదర్శి: వల్లేపు ఏడుకొండలు

కోశాధికారి: నల్ల ఉషాకిరణ్

సలహాదారులు: కొలియా స్టీఫెన్, మెదిద రవికాంత్

స్థాపక సభ్యులు:

పాస్టర్ సురేష్

పాస్టర్ ప్రవీణ్

పాస్టర్ నెహెమ్యా

పాస్టర్ రా

డివిజన్ 21 -- నూతన పాలకమండలి

అధ్యక్షులు: రెవ. విలియం

ఉపాధ్యక్షులు: పాస్టర్ మహేష్

కార్యదర్శి: రెవ. డాక్టర్ లాజరస్

సంయుక్త కార్యదర్శి: పాస్టర్ హేమంత్

కోశాధికారి: పాస్టర్ అభిషేక్

**సలహాదారులు:**

రెవ. దొడ్ల విల్సన్

రెవ. ఎఫెన్

పాస్టర్ ప్రసాద్

పాస్టర్ పాల్

పాస్టర్ తిమోతి

పాస్టర్ సైమన్

ఆశా జ్యోతి

పాస్టర్ జోసెఫ్

ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రైస్తవ సంఘాల ఐక్యత, సామాజిక సేవ, ఆధ్యాత్మిక అభివృద్ధి ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించడంలో అసోసియేషన్లు కీలక పాత్ర పోషించాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన పాలకమండలి ఆధ్వర్యంలో చర్చిల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని, సమాజ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని వారు కోరుకున్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ పరిధిలోని కొంపల్లిలో శ్రీశ్రీశ్రీ హరహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని హిల్ కౌంటీలో కోలన్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా గంగుల అంజలి యాదవ్ నియామకం శుభాకాంక్షలు తెలిపిన కాలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన గంగుల అంజలి యాదవ్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి గంగుల అంజలి యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే, పార్టీ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ ముందుకు సాగాలని సూచించారు.అనంతరం, నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించనున్న సర్దార్ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి , పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన కుల సంఘాల ప్రతినిధులు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి నివాసంలో పలువురు కుల సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా పలు వివాహ శుభకార్యాలు, కార్తీక వనభోజనాలకు ఆహ్వానించారు. జగద్గిరిగుట్టలో జరగనున్న 17వ సదర్ సమ్మేళన మహోత్సవం, కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ కార్తీక వనభోజన మహోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారు.. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు!

తులేకలాన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి..



**ఇబ్రహీంపట్నం నవంబర్ 13 ప్రజాజ్యోతి:** రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అభిషేక్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నప్పటికీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. శుక్రవారం తులేకలాన్‌లో పర్యటించిన ఆయన... గ్రామంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన పనులను పరిశీలించారు. అనంతరం, కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిర్మించతలపెట్టిన గ్రామీణ బ్యాంకు, గ్రంథాలయం, అంగన్‌వాడీ నిర్మాణాలకు బీఆర్ఎస్ నేతలు అడ్డుతగిలిన విషయాన్ని గుర్తుచేశారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కంటే గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఆయన గుర్తుచేశారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదన్నారు.

**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం.. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అభిషేక్‌రెడ్డి సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు లింగం తదితరులు పాల్గొన్నారు.



# 2015 అక్రమ కేసులో కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు

**తలకొండపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం పోరాడినందుకే



తమపై అక్రమ కేసులు పెట్టారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 2015 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జరిగిన నిరసనలో భాగంగా నమోదైన కేసులో శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కోర్టులో పేషీ జరిగింది.నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ తెలంగాణ జిల్లాల పర్యటన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అడ్డుకుని నిరసన తెలిపారనే కారణంతో నాటి కేసీఆర్ ప్రభుత్వం ఈ కేసు నమోదు చేసిందని నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపినందుకు కేసులు పెట్టడం అన్యాయమని, అయినా న్యాయస్థానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని వారు పేర్కొన్నారు.దాదాపు 11 ఏళ్లుగా ఈ కేసు కోర్టులో కొనసాగుతున్నా,వర్గీకరణ ఉద్యమం నుంచి వెనక్కి తగ్గేది లేదని నాయకులు స్పష్టం చేశారు.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు.ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మాదిగ జాతి హక్కుల కోసం నిలబడతామని వారు అన్నారు.ఈ పేషీకి అడ్వకేట్ మన్యంతో కలిసి ఎమ్మార్పీఎస్,ఎమ్ఎస్పీ,ఎమ్ఎమ్ఎస్ మరియు ఎమ్ఎస్ఎఫ్ నాయకులు హాజరయ్యారు.పేషీకి హాజరైన వారిలో ఎమ్మార్పీఎస్ మాజీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగతో పాటు సీనియర్ నాయకులు కేశపాగ రాంచందర్ మాదిగ,వి.ఎస్.రాజు మాదిగ,జే.పీ.లత మాదిగ,రేణుక మాదిగ,ఐత రమేష్ మాదిగ,మంద భీంరాజు మాదిగలు ఉన్నారు.

# శంషాబాద్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కొరడా

**ఒకేరోజు 16 కేసులు పరిష్కారం**

**రూ.38,700 జరిమానా**

**ఒకరికి జైలు, ఇద్దరికి సమాజ సేవ శిక్ష**

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**





**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారిపై శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. నవంబర్ 3వ తేదీన నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 16 కేసులను పరిష్కరించి, మొత్తం రూ.38,700 జరిమానా వసూలు చేశారు. రాజేంద్రనగర్ 10వ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి వేణు గోపాల్ రెడ్డి ముందు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని హాజరుపరచగా, వారికి శిక్షలు విధించారు.

**శిక్షలు పడిన వారి వివరాలు**

1. వేణు అనే వ్యక్తికి 01 రోజు సాధారణ కారాగార శిక్ష మరియు రూ.2,500 జరిమానా
2. గోపి అనే వ్యక్తికి 01 రోజు సమాజ సేవ మరియు రూ.2,500 జరిమానా
3. భరత్ కుమార్ అనే వ్యక్తికి 01 రోజు సమాజ సేవ మరియు రూ.2,500 జరిమానా విధించారు.

మిగతా 11 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ కింద మొత్తం రూ.28,000 జరిమానా విధించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 2 కేసుల్లో రూ.3,200 జరిమానా విధించారు. రహదారి భద్రతను నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తున్నామని, పౌరులందరూ నియమాలు పాటించి తమ భద్రతను కాపాడుకోవాలని శంషాబాద్ సిఐ ప్రమోద్ కుమార్ కోరారు.

# కన్నీటి కష్టంలో అండగా నిలిచిన అభిషేక్‌రెడ్డి..!

తులేకలాన్‌లో మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్తల ఇళ్లకు యువనేత ...

పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఓదార్పు.. పిల్లల భవిష్యత్తుకు భరోసా..





**ఇబ్రహీంపట్నం నవంబర్ 13 ప్రజాజ్యోతి:** తులేకలాన్ గ్రామంలో కుటుంబ పెద్దలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబసభ్యులను, అభిషేక్‌రెడ్డి పరామర్శించారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పంబలి పాండు, బోడ మహేందర్ కుటుంబాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబ పెద్దలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు. వారి బాధను పంచుకుంటూ ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబాల్లోని చిన్నారులను దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించడం, వారి కన్నీళ్లను తుడుస్తూ భవిష్యత్తుపై భరోసా కల్పించడం అక్కడున్న వారిని కదిలించింది. ఆప్తులను కోల్పోయిన ఆ కుటుంబాలకు తాము అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా తోడుగా నిలుస్తామని అభిషేక్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**కార్యకర్తలను కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు...**

పార్టీ కోసం నిత్యం కష్టపడిన ఇద్దరు కార్యకర్తలను కోల్పోవడం కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటని అభిషేక్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతి... ఆయా కుటుంబాలకే కాకుండా పార్టీకి కూడా తీరని బాధను మిగిల్చిందన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తమ బాధ్యత అని, వారి కుటుంబాలు ఎన్నటికీ ఒంటరి కాబోవని స్పష్టం చేశారు.

# నశా ముక్త్ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి:

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం యువత కృషి చేయాలి

## తలకొండపల్లి సీఐ జానకిరామ్ రెడ్డి






**తలకొండపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం మరియు యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభం నుంచే కళాశాల ప్రాంగణం విద్యార్థులతో కళకళలాడింది.ముఖ్య అతిథిగా హాజరైన సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ...యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నేటి యువతను డ్రగ్స్ నుంచి కాపాడుకోవడం అంటే రేపటి భారతదేశ భవిష్యత్తును కాపాడుకోవడమేనని అన్నారు.డ్రగ్స్,మత్తు పదార్థాల వినియోగం ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని,సమాజాన్ని,దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.క్షణికమైన మత్తు కోసం అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని కోరారు. డ్రగ్స్ కు బానిసైన వారిని నిందించకుండా వారికి సరైన అవగాహన, కుటుంబ సహకారం, కౌన్సెలింగ్ మరియు అవసరమైన చికిత్స అందించేందుకు సమాజం ముందుకు రావాలని పేర్కొన్నారు.పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువతను డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయాలని తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు, వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా "డ్రగ్స్ వద్దు – ఆరోగ్యమే ముద్దు, మత్తుకు నో చెప్పుదాం – జీవితానికి ఏస్ చెప్పుదాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు తాము డ్రగ్స్ కు దూరంగా ఉంటూ, తమ స్నేహితులను, కుటుంబ సభ్యులను కూడా చైతన్యపరుస్తామని సంకల్పించారు.అలాగే కళాశాల విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొని డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో బీజేఐఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ముదిరాజ్, కళాశాల అధ్యాపకులు పరమేష్, మై భారత్ కోఆర్డినేటర్ ఇస్లావత్ వెంకటేష్ నాయక్, మహేశ్వరం కోఆర్డినేటర్ ఎం.శివకుమార్, దేవేందర్, సిద్దు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న



అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి.

**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి )** 129 – సూరారం డివిజన్ కు చెందిన 18 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మంజూరు చేయించిన సుమారు రూ. 5,19,500/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , సీనియర్ నాయకులు చెక్క సురేష్, లక్ష్మణ్, అన్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్స్ రహిత భారత్' దిశగా సాగుతున్న ప్రయత్నాలపై భద్రాద్రి కొత్తగూడెంలో పీఐబీ హైదరాబాద్ ఆధ్వర్యంలో వార్తాలాప్

## వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టే వ్యూహాలు.. లొంగిపోయిన నక్సల్స్ కోసం పునరావాస చర్యలపై ఐపీఎస్ అధికారిణి శ్రీమతి సీహెచ్. సింధు శర్మ విశ్లేషణ




వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్తావన... తెలంగాణలో 2014 – 2026 మధ్య కాలంలో 829 మంది అరెస్టు కాగా, 918 మంది నక్సల్స్ లొంగిపోయినట్లు భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ శ్రీ బి. రోహిత్ రాజు వెల్లడి జిల్లా పోలీసు విభాగం, తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ విభాగం (ఎస్ఐబీ) సహకారంతో... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వేదికగా 'నక్సల్ రహిత భారత్' అంశంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తాలాప్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ ఈ కార్యక్రమంలో ప్రారంభోపన్యాసం చేశారు. ప్రభుత్వం, మీడియా మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో 'వార్తాలాప్' కార్యక్రమ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి జరుగుతున్న కృషిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని డాక్టర్ మానస్ కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ శ్రీమతి సీహెచ్. సింధు శర్మ మాట్లాడుతూ... తెలంగాణలో నక్సల్స్ నిర్మూలనకు తీసుకున్న చర్యలను వివరించారు. నక్సలిజం చరిత్ర, దాని వల్ల జరిగిన హింస, అభివృద్ధిపై దాని ప్రభావం గురించి సమగ్రంగా తెలిపారు. తెలంగాణలో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టడానికి అనుసరిస్తున్న వ్యూహాలు, పోలీసు సిబ్బంది చేసిన త్యాగాలు, మావోయిస్టుల లొంగుబాటు, వారికి అందిస్తున్న పునరావాస చర్యలనూ ఆమె వివరించారు. మారుమూల, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు... ముఖ్యంగా మహిళలు, యువత, పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అత్యవసర సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని శ్రీమతి సింధు శర్మ ప్రముఖంగా ప్రస్తావించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ బి. రోహిత్ రాజు మాట్లాడుతూ... వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి పోలీసులు చేస్తున్న కృషిని, ఈ ప్రాంతంలో అమలవుతోన్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలనూ వివరించారు. జిల్లాలో 2014, 2026 మధ్య కాలంలో 829 మంది అరెస్టు కాగా, 918 మంది లొంగిపోయినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో, గతంలో తీవ్రవాదం వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లో సంచార వైద్య సదుపాయాలు, వైద్య శిబిరాలు, రహదారి సౌకర్యం, సోలార్ దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం తీసుకుంటున్న చర్యలను ఆయన వెల్లడించారు. ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పాఠశాలలు, క్రీడా సదుపాయాలు, కమ్యూనిటీ హాళ్లు, ఇతర వసతుల ఏర్పాటు గురించి శ్రీ రోహిత్ రాజు వివరించారు. ఖమ్మం ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ కోటేశ్వరరావు... ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ శ్రీమతి వర్గంటి గాయత్రి... జిల్లా పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు చెందిన దాదాపు 100 మంది పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టడానికి, ఈ ప్రాంత అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలుసుకోవడానికి, అధికారులతో నేరుగా సంభాషించడానికి ఈ 'వార్తాలాప్' చర్చా కార్యక్రమం పాత్రికేయులకు చక్కటి అవకాశాన్ని కల్పించింది.

# ఇశ్రాయిపల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్



**తలకొండపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇశ్రాయిపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా భూమి లెవలింగ్ పనులు ప్రారంభమయ్యాయి(వీబీజీరామ్‌జీ)లో భాగంగా చేపట్టిన భూమి లెవలింగ్ పనులను గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ ప్రారంభించారు.కూలీలతో కలిసి పనులను ప్రారంభించిన సర్పంచ్,గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలో ఉపాధి హామీ ద్వారా నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు,వ్యవసాయ భూములను అభివృద్ధి చేసే దిశగా పనులు చేపడుతున్నామని తెలిపారు.గతంలో ఎగుడుదిగుడుగా ఉండి సాగుకు ఇబ్బందిగా ఉన్న భూములు ఇప్పుడు చదును కావడంతో రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని ఆమె అన్నారు.ఉపాధి హామీ పనుల వల్ల గ్రామంలోని పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని,కూలీల చేతికి పని దొరకడంతో వారి కుటుంబాల్లో భరోసా పెరిగిందని వారు పేర్కొన్నారు.భూములు చదును కావడం వల్ల రైతులకు సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని,దిగుబడి కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వానరాశి వెంకటేష్,డిప్యూటీ సర్పంచ్ విజయలక్ష్మి విజయకుమార్,వార్డు సభ్యులు శేఖర్ యాదవ్,శ్రీశైలం,ఫీల్డ్ అసిస్టెంట్ బాల్ చెన్నయ్య, కారోబార్ రవి,మేటి రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండలానికి 619 నూతన పింఛన్లు మంజూరు

### నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్ పత్రాల అందజేత

### పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### నూతన పింఛన్ల మంజూరుపై యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ హర్షం



**తలకొండపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలానికి 619 నూతన పింఛన్లు మంజూరు అయినట్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. ఎంతో కాలంగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న పేదలు,వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఈ పింఛన్లు ఎంతో భరోసా కల్పించనున్నాయి.ఆమనగల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్ లో నేడు నిర్వహించే కార్యక్రమంలో నూతన పింఛన్లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయనున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ...పేదల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం ఎదురుచూసిన అర్హులకు ఇప్పుడు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.నూతన పింఛన్లు మంజూరు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.పింఛన్ రావడంతో పేద కుటుంబాలకు నెలవారీ ఆర్థిక భరోసా దొరుకుతుందని,వృద్ధులకు,ఒంటరి మహిళలకు,వికలాంగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులందరూ రేపు జరిగే కార్యక్రమానికి హాజరై పింఛన్ పత్రాలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అక్రమ సంబంధం అనుమానం.. ఓ నిండు ప్రాణం బలి.!

## అనుమానంతో భార్యను హతమార్చిన భర్త.! పారిపోతున్న నిందితుడిని పట్టుకున్న పోలీసులు..

**ఇబ్రహీంపట్నం నవంబర్ 13 ప్రజాజ్యోతి:** భార్యపై అక్రమ సంబంధం ఉందనే అనుమానం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. అనుమానంతో భార్యను వేధిస్తూ వచ్చిన భర్త చివరకు ఆమెను దారుణంగా హత్య చేసిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉపాధి నెపంతో ఒడిశా నుంచి భార్య, పిల్లలను తీసుకొచ్చిన నిందితుడు పక్కా ప్రణాళికతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. హత్య చేసిన అనంతరం అక్కడి నుంచి పరారైన నిందితుడిని పోలీసులు 24 గంటల్లోనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదిభట్ల ఇన్‌స్పెక్టర్ ఎస్. రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఘనశ్యామ్ పూజారి (33) తన భార్య ఉనిత పూజారి అలియాస్ హుక్యా మజి (32)కు స్వగ్రామానికి చెందిన మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని అనుమానించేవాడు. ఈ విషయమై తరచూ భార్యను శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ క్రమంలో ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. ఉపాధి కోసమని నమ్మించి ఈ నెల 7న భార్య, పిల్లలను ఒడిశా నుంచి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కొంగరకలాన్‌లో ఉన్న వీఎస్‌బీ బ్రిక్స్‌కు తీసుకొచ్చాడు. కాగా ఈ నెల 11న రాత్రి భోజనం అనంతరం భార్య మలమూత్ర విసర్జనకు వెళ్లగా, ఆమె వెంట వెళ్లిన ఘనశ్యామ్ కంపెనీ వెనుక ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో స్క్రూడ్రైవర్‌తో ఆమె గొంతు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడు. అనంతరం కంపెనీ సూపర్‌వైజర్ రాజుపాలెం హేమాద్రి, ఇతర కార్మికులు ప్రశ్నించగా తానే హత్య చేసినట్లు అంగీకరించాడు. అయితే మృతదేహం ఉన్న ప్రదేశాన్ని చూపిస్తానని నమ్మించి వారిని మరో ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడి నుంచి పరారయ్యాడు.

పారిపోతుండగా పట్టుకున్న పోలీసులు...

నిందితుడు పరారైన విషయంపై సూపర్‌వైజర్ హేమాద్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 12న ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మీదుగా విజయవాడ జాతీయ రహదారి వైపు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ఘనశ్యామ్‌ను సూపర్‌వైజర్ హేమాద్రి గుర్తించాడు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 997/2026, బీఎన్ఎస్ సెక్షన్ 103(1) కింద కేసు నమోదు చేసి అరెస్టు అనంతరం రిమాండ్‌కు



తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# ట్రాఫిక్ సీఐని కలిసిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



**చేవెళ్ల, నవంబరు 13(ప్రజా జ్యోతి);** చేవెళ్ల ట్రాఫిక్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు తాళ్లపల్లి నర్సింలు, కృష్ణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# విద్యార్థులకు సదర్లాండ్ సంస్థ చేయూత..!

## బోడుప్పల్ హైస్కూల్‌లో 450 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ

## విద్యార్థుల అభ్యున్నతికి సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయం : మంద సంజీవరెడ్డి

**మేడిపల్లి,నవంబర్13(ప్రజా జ్యోతి )** : విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు,క్రీడల పట్ల ఆసక్తిని ప్రోత్సహించేందుకు సదర్లాండ్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చింది.సంస్థ ఆధ్వర్యంలో బోడుప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 450 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు.సంస్థ వైస్ ప్రెసిడెంట్ అనిల్, సీనియర్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి,కృష్ణ మల్లిక్ సౌజన్యంతో ఈ యూనిఫామ్స్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ఫుట్మేసర్ మండల మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ చేసి,వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల,జట్టుగా పనిచేసే తత్వాన్ని అలవర్చుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి 450 మందికి స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందించడం గొప్ప విషయమని, సామాజిక బాధ్యతలో భాగంగా విద్యారంగానికి చేయూతనందిస్తున్న సదర్లాండ్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ సంస్థ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా



అభినందించారు.సంస్థ వైస్ ప్రెసిడెంట్ అనిల్‌తో పాటు సీనియర్ మేనేజర్లు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సహకారం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాందారం శ్రీధర్ గౌడ్,సంతోష్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,ఉప్పరి విజయ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు,మాజీ ప్రధానోపాధ్యాయుడు అశోక్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

## రూ.10 లక్షల నిధులతో 14వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

## గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం.. ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**షాబాద్ నవంబర్ 13 ( ప్రజా జ్యోతి )** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ, మారుమూల గ్రామాలు, పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక చర్యలు చేపడుతోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని 14వ వార్డులో రూ. 10 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ఎంతో కీలకమని, నాణ్యమైన రహదారుల నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభతరమవుతాయని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లపై ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేందుకు సీసీ రోడ్ల నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంజూరైన నిధులతో చేపట్టే పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాలు, వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావలి చంద్రశేఖర్, తమ్మలి రవీందర్, సర్పంచ్ అశోక్, రాములు, థౌసిఫ్ , గౌరీ, యాదిరెడ్డి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన "ఎమ్మెల్యే శంకరుడి" పరుగులు..

- అభివృద్ధి పనులకు శ్రీకారం..ప్రజల ఆశయాల సాధనకు మరో ముందడుగు
- 12 గంటల నిర్విరామ పర్యటన..
- 10 గ్రామాలలో వివిధ ప్రాంతాలలో అభివృద్ధికి శ్రీకారం!
- ప్రజల మధ్యే ఎమ్మెల్యే.. పల్లెల ప్రగతే లక్ష్యంగా వీర్లపల్లి శంకర్!
- 12 గంటల పాటు అభివృద్ధి బాటలో ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- ఉదయం 7 నుంచి సాయంత్రం 7 వరకు గ్రామాల్లోనే పర్యటన..
- ఒకే రోజు 10 గ్రామాలు, వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం
- పల్లెపల్లెలో ఘన స్వాగతాలు..
- ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు, రోడ్లు, డ్రైనేజీలు, భవనాలకు శంకుస్థాపనలు
- ఎస్.బి పల్లి మరియు సిద్ధాపూర్ గ్రామాల్లో శంకరుడికి ఘన స్వాగతం









**కొత్తూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అలుపెరుగని పర్యటన సాగించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఆయన పర్యటన సాయంత్రం 7 గంటల వరకు ఏకధాటిగా 12 గంటల పాటు ఆయా గ్రామాలు వివిధ ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటన సుడిగాలి పర్యటనలా కొనసాగింది. పొద్దున్నే ఉదయం ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామ పరిధిలోని గౌరికుంట తండాలో ఉదయం 7 గంటలకే గిరిజన దంపతుల ఇంటికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వరి నూతన ఇందిరమ్మ ఇంటిని ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు వారికి సొంత తోబుట్టున వస్త్రాలు అందజేశారు. అనంతరం వారిచ్చిన ఫలహారాలు స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఫరూక్ నగర్ కేంద్రాల్లో షాది ఖానాలో స్థానిక మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేసిన చేయూత పింఛన్ల గుర్తింపు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల సమస్యలు వినడంతో పాటు వారికి గుర్తింపు పత్రాలు అందజేశారు. ఇక్కడి నుండి ప్రారంభమైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటన శుక్రవారం సాయంత్రం 7 గంటలకు ముగిసింది. కొత్తూర్ మండలంలోని అనేక గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల మధ్య గడిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ ఒకే రోజు అనేక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ముఖ్యంగా ఎస్.బి. పల్లి, సిద్ధాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యేకు ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పెంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని నూతన గృహాలను ప్రారంభించారు.కొడిచర్లలో సీసీ రోడ్డు,డ్వాక్రా భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడంతో పాటు కొత్తగా మంజూరైన పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. కొడిచర్ల తండా, ఖాజిగూడ తండాల్లో డ్వాక్రా భవనాలను ప్రారంభించి, సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడంతో పాటు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు.ఎస్.బి. పల్లిలో మహిళా సమాఖ్య భవనం, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. నూతన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తగా మంజూరైన పింఛన్ల ప్రొసీడింగ్స్ అందజేశారు. సిద్ధాపూర్ పరిధిలోని చింతగట్టు తండాలో భూగర్భ మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సిద్ధాపూర్‌లో వాటర్ ఫిల్టర్ ప్లాంట్, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి, గ్రామపంచాయతీ భవనం, సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.వై.ఎం. తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి వీధి దీపాలను ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో పాటు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇన్ముల్ నర్వ గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి కాలువలు, మహిళా సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా కొత్తూరు మండల కేంద్రంలోని కుమ్మరిగూడలో మహిళా సమైక్య భవనం, అలాగే కొత్తూరు నాలుగో వార్డులో పోలీస్ స్టేషన్ వద్ద పార్కు అభివృద్ధి పనులకు రూ 85 లక్షలతో శ్రీకారం చుట్టారు. అలాగే రెండు ట్రాక్టర్లను పంపిణీ చేశారు.117 చేయూత పింఛన్ల ప్రొసీడింగ్లను లబ్ధిదారులకు అందజేశారు. 12 గంటల పాటు సాగిన ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, కొత్తూర్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, చేగూర్ పీఏసీఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్, ఫరూఖ్‌నగర్ పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ఫరూఖ్‌నగర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి రఘు నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు యాదగిరి, గోవిందు నాయక్, విష్ణు, సుమిత్ర మల్లారెడ్డి, జగన్, గోపాల్, కాంగ్రెస్ ఎస్సీ విభాగం నియోజకవర్గ చైర్మన్ జాంగారి రవి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.12 గంటల పాటు ప్రజల మధ్య.. పల్లెల అభివృద్ధే ఎజెండాగా సాగిన ఎమ్మెల్యే పర్యటన కొత్తూర్ మండలంలో రాజకీయంగా, ప్రజల్లోనూ ప్రత్యేక చర్చకు దారితీసింది.

# మండలాన్ని డంపింగ్ యార్డుల మార్చేలా కాంగ్రెస్ కుట్ర

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

## శ్రీ వెంకటేశ్వర పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

## ప్రాజెక్టుకు తిరిగి ఊపిరి పోయడం సిగ్గుచేటు

## కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ అస్తవ్యస్తం

**యాచారం, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)**: కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా మారుతోందని జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయ తల పెట్టిన శ్రీ వెంకటేశ్వర పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పదహారేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చెత్త నిర్ణయం తీసుకుందని ధ్వజమెత్తారు. 2010లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాను ఎమ్మెల్యేగా తిప్పి కొట్టానని చెప్పారు. నగరం నుండి రోజు దాదాపు 700 టన్నుల చెత్తను తీసుకొచ్చి ఈ ప్రాంతంలో కరెంటు ఉత్పత్తి చేస్తామనడం సరైంది కాదన్నారు. నగరం నుంచి రోజుకు 300 లారీల చెత్తను తెచ్చి నియోజకవర్గాన్ని ఏం చేయాలనుకుంటున్నారని నిలదీశారు. మండల కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేసే శ్రీ వెంకటేశ్వర పవర్ ప్రాజెక్టుకు తిరిగి ఊపిరి పోయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలాన్ని మరో జవహర్ నగర్ డంపింగ్ యార్డుల మార్చేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే లాలూచీపడి చోద్యం చూస్తున్నారని అందుకే ప్రభుత్వం చెత్త నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. వెంటనే ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కు తగ్గాలని లేదంటే ప్రజలచే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.



# ప్రెసిడెన్సీ కాలనీ అభివృద్ధికి రూ.32.50 లక్షల నిధులు.. సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆటస్థలం అందుబాటులోకి



**అల్వాల్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** ప్రెసిడెన్సీ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించడంతో పాటు, రూ. 12.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్ పరికరాలు, చిన్నారుల ఆటవస్తువులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ అభివృద్ధి పనులతో కాలనీ వాసులకు మెరుగైన సౌకర్యాలు కలగనున్నాయి.మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక చొరవ, కృషితో ఈ అభివృద్ధి పనులు మంజూరై కార్యరూపం దాల్చాయని ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ప్రెసిడెన్సీ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెన్సీ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బాల్ రెడ్డి, నర్ర శ్రీనివాస్ రెడ్డి, కులకర్ణి, గంగారాం, బంగారు రెడ్డి, అలీ, యూసుఫ్, మురళీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం స్వామి, వెంకట్, వెంకటే గౌడ్, నవీన్, సందీప్ రెడ్డి, దేవ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఓల్డ్ అల్వాల్‌లోని ఇందిరాగాంధీ సర్కిల్‌ను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మెరుగైన వ్యాయామ వసతుల కల్పనే లక్ష్యం.. లేబర్ అడ్డా జిమ్‌కు రూ.30 లక్షలతో ఆధునిక భవనం!



**అల్వాల్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు యువత ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన వసతులను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో ఇందిరాగాంధీ సర్కిల్, లేబర్ అడ్డా ప్రాంతాల్లో ఉన్న వ్యాయామశాలలను మరింత విస్తరించి ఆధునిక సౌకర్యాలు కల్పించే అంశంపై సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అధికారులు డీఈ మహేష్, ఏఈలతో కలిసి వ్యాయామశాలల ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఆయన, వాటి అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా లేబర్ అడ్డా వద్ద ఉన్న వ్యాయామశాలను సుమారు రూ.30 లక్షల వ్యయంతో డబుల్ స్టోరీ భవనంగా అభివృద్ధి చేసి ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సదుపాయం అందుబాటులోకి వస్తే యువతతో పాటు స్థానిక ప్రజలకు వ్యాయామం చేసేందుకు మెరుగైన వసతులు కలుగుతాయని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సంబంధిత అధికారుల సమన్వయంతో వాటిని ముందుకు తీసుకెళ్తామని తోట లక్ష్మీకాంత్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాజ్ జితేంద్రనాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, స్వామి, కేబుల్ శేఖర్, నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, మల్లెల శివ, సాయిరాం గౌడ్, శ్రీశైలం యాదవ్, జ్యోతి యాదవ్, లక్ష్మీ, నీతా, గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**తలకొండపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 21 వరకు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం నిర్వహించారు.గుర్రంగూడలోని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేద రజిని సాయిచంద్ నివాసంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు,మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలకు అనుగుణంగా యువతను విద్య,క్రీడలు,సామాజిక సేవ వైపు నడిపించడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఈ టోర్నమెంట్ లో పలు జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులకు మంచి వేదిక కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ డైరెక్టర్ అశ్విన్ కుమార్,బోర్డు సభ్యులు బండగల చందు,కొమ్ము కిరణ్,కొప్పు మహేష్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పెంజర్ల లో సర్పంచ్ జగన్,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేయూత పెన్షన్లు అందజేత



**కొత్తూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** గామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ జగన్,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే చీర సారెను అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి, ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశాల రమేష్, పంచాయతీ కార్యదర్శి గౌస్, వార్డ్ సభ్యులు మామిడి భారతమ్మ,మంద మాధవి, ఆకలపల్లి మాధవి,దేశాల శారద,కె వేదంతా చారి, అర్బాస్,కటిక మై బుజ్జి,కట్నం రమాదేవి,డీలర్ రాజేందర్ రెడ్డి, దేశాల జైపాల్,సహదేవ్,మంద శ్రీను,తదితరులు పాల్గొన్నారు.ం



# అంగన్వాడీ కేంద్రంలో కుళ్ళిపోయిన గుడ్ల పంపిణీ

నాణ్యమైన గుడ్లకు బదులుగా కుళ్ళిన గుడ్లు దర్శనం



**యాచారం, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తున్నామని చెబుతున్న ఐసిడిఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. మండల పరిధిలోని మాల్ అనుబంధ గ్రామం కిషన్ పల్లిలో కుళ్లిపోయిన గుడ్లు దర్శనమిచ్చాయి. అంగన్వాడీ టీచర్ చిన్నారులకు కుళ్లిపోయిన గుడ్లు పంపిణీ చేశారు. ఇదేంటని చిన్నారుల తల్లిదండ్రులు కుళ్లిపోయిన గుడ్ల విషయమై టీచర్ ను ప్రశ్నించగా.. కొన్ని ట్రేలల్లో పైనుంచి అలాగే వచ్చాయని సమాధానం ఇచ్చారు. కుళ్లిపోయిన నాణ్యతలేని గుడ్లను పంపిణీ చేయడం వల్ల చిన్నారులు అనారోగ్యం పాలయ్యే పరిస్థితులు తలెత్తుతాయని పలువురు పేర్కొన్నారు. చిన్నారులకు అందించే పౌష్టికాహారం విషయంలో నాణ్యత ప్రమాణాలు ఉన్నాయన్న విషయాన్ని అధికారులు ముందే నిర్ధారించుకోవాలని చెప్పారు. మరో మారు ఇలా జరగకుండా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు.

# కొడిచెర్ల తాండలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

డ్వాకా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సిసి రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన





**కొత్తూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా కొడిచెర్ల తాండలో సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై సీసీ రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం చేయూత పెన్షన్లు అందజేసి నూతనంగా నిర్మించిన డ్వాకా భవనాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రెడ్డి ఎన్‌క్లేవ్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలి..

అధికారులతో మాట్లాడిన శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్ నవంబర్ 13(ప్రజా జ్యోతి)** కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటూ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి రెడ్డి ఎన్‌క్లేవ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్ నంబర్ 11లో గతంలో ఏర్పాటు చేసిన పాత డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను కాలనీవాసులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.ఎప్పుడో ఏర్పాటు చేసిన పాత డ్రైనేజీ లైన్‌ను తొలగించి, ప్రస్తుత కాలనీ అవసరాలకు అనుగుణంగా కొత్త డ్రైనేజీ లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన శాంతి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్, కాలనీవాసులు దివాకర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, ప్రవీణ్, వీరయ్య, నాయకులు ప్రేమ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, వివిఎన్ రాజు, సాజిద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు లేక ఎండిపోతున్న వేరుశనగ పంట

రూ.10 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన

రైతులను ఆదుకోవాలని డిమాండ్



**తలకొండపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రైతు కటికెల జంగయ్యకు తీవ్ర నష్టం వాటిల్లింది.దేవాదాయ శాఖకు చెందిన వ్యవసాయ భూమిలో దాదాపు 15 ఎకరాల పైచిలుకు వేరుశనగ పంట వేశారు.ఎంతో ఆశతో,అప్పులు చేసి విత్తనాలు,ఎరువులు,మందులు వేసి పంటను సాగు చేశారు.పంట చేతికి వచ్చే సమయానికి కరెంటు సక్రమంగా రాకపోవడంతో బోర్లు నడవక,సకాలంలో నీరు అందక పంట పూర్తిగా ఎండిపోయింది.గత ప్రభుత్వంలో 24 గంటల కరెంటు ఉండటంతో రైతులు లాభసాటిగా సాగు చేసుకునేవారని,ప్రస్తుతం కరెంటు కోతల వల్లనే తన పంట దెబ్బతిన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో రూ.10 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని లబోదిబోమన్నారు.కరెంటు కోతల ప్రభావం కేవలం తన ఒక్కడికే కాకుండా గ్రామంలోని అనేక మంది రైతులపై పడుతోందని,రైతుల ఇండ్లలో తీవ్ర ఆందోళన,కరువు పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు.పంట నష్టంతో ఏం చేయాలో తెలియక రైతు కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.లేకపోతే రైతులు మరింత నష్టాల పాలవుతారని హెచ్చరించారు.

# అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్యే కాలే యాదయ్య, మధుసూదన్ రెడ్డి



**షాబాద్ నవంబర్ 13( ప్రజాజ్యోతి ) అధికారులు**, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నాగర్‌కుంట, సర్దార్‌నగర్, హైతాబాద్ గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయా గ్రామాల సర్పంచులు సభలో ప్రస్తావించగా, మిషన్ భగీరథ అధికారులు సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. చందనవెల్లి, మాచన్‌పల్లి గ్రామాల్లో చెరువు కట్టలకు మరమ్మతులు చేపట్టాలని సర్పంచులు కోరగా, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య ,మధుసూదన్ రెడ్డి, మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు సూచించాలని సర్పంచులను కోరారు. గ్రామాల్లో పంచాయతీ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవక భూగర్భ జలమట్టం తగ్గుతోందని, రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బోర్లు, చేతిపంపులు, మోటార్లు, బహిరంగ బావుల పరిస్థితిని ముందుగానే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 30 వరకు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గ్రామాల్లో నీటి వనరుల వివరాలను సేకరించాలని, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో రూ.80 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం..

ద్వారకా నగర్,నందిని నగర్ కాలనీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**మేడిపల్లి,నవంబర్13(ప్రజాజ్యోతి )** : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది.డివిజన్ పరిధిలోని ద్వారకా నగర్ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2తో పాటు నందిని నగర్ కాలనీలలో రూ.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ప్రజల అవసరాలు,కాలనీల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.కాలనీల అభివృద్ధితోనే పట్టణ ప్రగతి సాధ్యమవుతుందని,ప్రజలకు నిత్యం ఉపయోగపడే పనులను గుర్తించి వాటిని కార్యరూపంలోకి తీసుకువస్తున్నామని అన్నారు.ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కుర్రి శివ శంకర్,రసాల కుమార్ యాదవ్,కొత్త సుశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టెలిఫోన్ కాలనీలో కొత్త కిషోర్ గౌడ్ విస్తృత పర్యటన..

కాలనీవాసులతో కలిసి సమస్యలపై ఆరా

సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**మేడిపల్లి,నవంబర్13(ప్రజా జ్యోతి )** : ప్రజా సమస్యల పరిష్కారానికి, కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ అన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ టెలిఫోన్ కాలనీలో ఆయన కాలనీవాసులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.కాలనీలో రోడ్లు,డ్రైనేజీ తదితర మౌలిక వసతులకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా నూతన సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని కొత్త కిషోర్ గౌడ్ హామీ ఇచ్చారు. కాలనీవాసుల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ పర్యటనలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,డివిజన్ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొకూర్ కింది బస్తీలో వరద ముప్పునకు చెక్.. డ్రైనేజీ పనులపై ప్రత్యేక దృష్టి



**అల్వాల్ నవంబర్ 13(ప్రజా జ్యోతి)** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని కొకూర్ గ్రామం కింది బస్తీలో చేపడుతున్న బాక్స్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎం ఎం సి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిని అధికారులు వివరించగా, నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వరద నీటి సమస్యలు తలెత్తకుండా స్టార్మ్ వాటర్ పైప్‌లైన్ పనులు కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఎం సి అధికారులు డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, సతీష్, రమేష్ చారి, నరేష్, కె. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

## రూ.50 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన వసతుల పరిశీలన

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ప్రోత్సాహం.. పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపితే సహకారం



**బోయిన్ పల్లి, నవంబర్ 13.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ హైస్కూల్‌ను శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించడంతో పాటు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుంచి మంజూరైన రూ.50 లక్షల వ్యయంతో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్ఓ ప్లాంట్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్‌లను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. 8వ తరగతిలో ఉపాధ్యాయుడు పాఠం బోధిస్తున్న తీరును స్వయంగా పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వ్యాసరచన, క్రీడా, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వచ్చే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీలత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు ఇందిర, ప్రభాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారిణి మృతిపై అనుమానాస్పద కేసు

## నిర్ధారణ కాని అంశాలను ప్రచారం చేయొద్దు

## తల్లిదండ్రులు పిల్లలతో స్నేహంగా ఉండాలి



**వికారాబాద్ పట్టణ సీఐ కె. రఘు కుమార్ విజ్ఞప్తి**





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): వికారాబాద్ పట్టణంలోని మధు కాలనీలో యువ క్రీడాకారిణి నందిని (17) మృతిపై అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ కె. రఘు కుమార్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నిర్ధారణ కాని విషయాలను ప్రచారం చేయవద్దని, బాధ్యతాయుతంగా వార్తలు ప్రసారం చేయాలని మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో నందిని తన మేనమామ రమేష్ ఇంట్లో ఫ్యాన్ హుక్‌కు చున్నీతో ఉరివేసుకున్నట్లు తెలిపారు. గమనించిన మేనమామ వెంటనే ఆమెను కిందకు దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, ఇద్దరు యువకులు ప్రేమ పేరుతో తన కుమార్తెను వెంటపడుతున్నారని, కృష్ణ, అనిల్ అనే వ్యక్తులపై అనుమానం ఉందని పేర్కొన్నారు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మృతురాలి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, కాల్ వివరాలు, చాటింగ్‌లు, ఇతర డిజిటల్ ఆధారాలను విశ్లేషిస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదికలు, దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

పిల్లల మానసిక స్థితిపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి: ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు, యువత మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగం ద్వారా ప్రేమ పేరుతో వేధింపులు, బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని పోలీసులు హెచ్చరించారు. పిల్లలతో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని, వారి భావాలను అర్థం చేసుకోవాలని సూచించారు. పిల్లలు అకస్మాత్తుగా ఒంటరిగా ఉండటం, తరచూ ఏడవడం, నిద్రలేమి, చదువు లేదా క్రీడలపై ఆసక్తి కోల్పోవడం వంటి మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రేమ వ్యవహారాలు, వ్యక్తిగత సమస్యలను తల్లిదండ్రులతో పంచుకున్నప్పుడు వారిని తిట్టడం, అవమానించడం చేయకుండా ప్రశాంతంగా వినాలని సూచించారు. అవసరమైతే మానసిక నిపుణుల సహాయం తీసుకోవాలని తెలిపారు.

ప్రేమ పేరుతో వేధింపులు నేరం : ఒక వ్యక్తి ప్రేమను అంగీకరించకపోతే వారి నిర్ణయాన్ని గౌరవించాలని యువతకు పోలీసులు సూచించారు. ప్రేమ పేరుతో వెంటపడటం, బెదిరించడం, అసభ్య సందేశాలు పంపడం, ఫోటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేయడం నేరమని హెచ్చరించారు. ఇలాంటి వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. వ్యక్తిగత సమస్యలు, ప్రేమ వ్యవహారాలు, కుటుంబ సమస్యలు లేదా మానసిక ఒత్తిడి ఎదురైనప్పుడు ఆత్మహత్య వంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, మానసిక నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. పిల్లల భద్రత పోలీసులకే పరిమితం కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమిష్టి బాధ్యతగా భావించాలని సీఐ రఘు కుమార్ విజ్ఞప్తి చేశారు. పిల్లలకు ఖరీదైన బహుమతుల కంటే తల్లిదండ్రుల ప్రేమ, సమయం, నమ్మకం, ఆత్మీయత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

## ప్రజాప్రతినిధులు, అధికారులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచన

## జిల్లా పరిషత్ నూతన భవనంలో అభివృద్ధి పనులకు శ్రీకారం





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ నూతన భవనంలో అధికారిక కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయ ప్రహరీ గోడ, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్సీ సీడీపీ, జిల్లా పరిషత్ ఎస్ఎంజీ నిధుల ద్వారా మొత్తం రూ.72 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల సూచనలు, అధికారుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని స్పష్టం చేశారు. నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్‌లను స్పీకర్ శాలువాలతో సత్కరించి వారి చాంబర్లలో ఆసీనులను గావించారు. ఈ కార్య క్రమంలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వికారాబాద్ ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేషం, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో జరగనున్న హైదరాబాద్ కాస్‌ప్లే మాస్టర్‌క్లాస్

### జూబ్లీహిల్స్‌లోని కిస్సా కాఫీ హౌస్‌లో నిర్వహణ



**జూబ్లీహిల్స్,నవంబర్13(ప్రజాజ్యోతి)** : ఈ నెల 15న జూబ్లీహిల్స్‌లోని కిస్సా కాఫీ హౌస్‌లో జరిగే హైదరాబాద్ కాస్‌ప్లే మాస్టర్‌క్లాస్, కాస్‌ప్లేయర్లుగా ఎదగాలనుకునేవారిని, కాస్‌ప్లే ఔత్సాహికులను సృజనాత్మకత, నేర్చుకునే అనుభవంతో కూడిన మధ్యాహ్నం కోసం ఒకచోట చేర్చనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లో వారు మాట్లాడుతూ డిసెంబర్ 11, 13, తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న 'మారుతి సుజుకీ ప్రజెంట్స్ హైదరాబాద్ కామిక్ కాన్, పవర్డ్ బై క్రంచీరోల్'కు ముందస్తు కార్యక్రమంగా నిర్వహిస్తున్న ఈ మాస్టర్‌క్లాస్, కాస్‌ప్లే కళను అన్వేషించడానికి, తమకు ఇష్టమైన పాత్రలను సజీవంగా మలచే నైపుణ్యాన్ని నేర్చుకోవడానికి, తోటి ఔత్సాహికులతో అనుసంధానమవ్వడానికి పాల్గొనేవారికి అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ సెషన్‌కు ఇండియన్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ కాస్‌ప్లే గ్రాండ్ ఛాంపియన్ అరిందమ్ పాల్ నాయకత్వం వహిస్తారన్నారు. ఆయనతో పాటు ఫ్యాంటసీ కాస్ట్యూమ్స్, కుట్టుపని (నీడిల్‌వర్క్)లో అనుభవం ఉన్న నిష్ణాత కాస్‌ప్లేయర్ ఈషా సింగ్, ఫోమ్ ఆర్మర్, ప్రాప్ తయారీలో ప్రత్యేకత కలిగిన హైదరాబాద్‌కు చెందిన కాస్‌ప్లేయర్ భరత్ కుమార్ కూడా పాల్గొంటారన్నారు. ప్రదర్శనలు, పరస్పర చర్యతో కూడిన కార్యకలాపాల ద్వారా, పాల్గొనేవారు పాత్ర రూపకల్పన, కాస్ట్యూమ్ తయారీ, స్టైలింగ్, ప్రెజెంటేషన్ గురించి అన్వేషిస్తూ, అనుభవజ్ఞులైన క్రియేటర్ల నుంచి నేర్చుకుంటూ, ఆలోచనలు పంచుకుంటారన్నారు.

# కానిస్టేబుల్ నర్సింలు చిన్నారుల శారీ ఫంక్షన్ లో

## పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

### చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





**బషీరాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నర్సింలు కుటుంబంలో నిర్వహించిన ఇద్దరు చిన్నారుల శారీ ఫంక్షన్ వేడుకలు శుక్రవారం తాండూర్ ఎంపీటీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన నరసింహులు ఇద్దరు చిన్నారుల శారీ ఫంక్షన్ను కుటుంబ సభ్యులు బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించారు ఈ వేడుకకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్రెడ్డి కరణం పురుషోత్తం రావు లొంక నర్సింలు బషీరాబాద్ ఎస్ఐ విఠల్ కానిస్టేబుల్ బాలరాజ్ నాగేంద్రయ్య విలేకరులు నవదిశ సైమన్ ప్రజా జ్యోతి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పై దాడి చేయడం ఏంటి..?

### దాడిని ఖండించిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల పరిధిలోని నీళ్లపల్లి గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డిపై జరిగిన దాడిని సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మహారాజ్ తీవ్రంగా ఖండించారు. ప్రజల కోసం పనిచేసే సర్పంచ్ పై దాడి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.గ్రామ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు కష్టపడే ప్రజాప్రతినిధిపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికే అవమానమని, ఇలాంటి ఘటనలు గ్రామాల్లో భయాందోళనలు సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో దాడిపై ఫిర్యాదు చేశారు. అనంతరం వెంకటేష్ మహారాజ్ స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్ఐ కె. విఠల్ తో మాట్లాడి, ఫిర్యాదుపై ఆరా తీసి వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో సర్పంచులపై ఇలాంటి ఘటనలు జరగవని స్పష్టం చేశారు.సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, వారికి రక్షణ కల్పించడం పోలీసులు, ప్రభుత్వం బాధ్యత అని అన్నారు.ఎస్ఐ విట్టల్ సానుకూలంగా స్పందిస్తూ, ఫిర్యాదు ఆధారంగా వెంటనే కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ జంగం వీరయ్య, ఇందర్ చెడ్ సర్పంచ్ కృష్ణకుమార్, క్యాద్గీరా సర్పంచ్ జైపాల్ రెడ్డి, జీవన్గి సర్పంచ్ బసప్ప, కోర్విచెడ్ సర్పంచ్ నవీన్ రెడ్డి, మల్కన్గిరి సర్పంచ్ నగేష్, పార్వత్పల్లి సర్పంచ్ పాండు గంగారెడ్డి, వడ్డే శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చవాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాగసమందర్‌లో ఆధ్యాత్మిక శోభ.. నేటి నుంచి వీరాంజనేయ ఆలయ మహోత్సవాలు

## రూ.కోటిపై వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం.. దాతల సహకారంతో మహాకార్యం

## మూడు రోజులపాటు వైభవంగా పునఃప్రతిష్ఠాపన వేడుకలు

## గ్రామదేవత ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రత్యేక ఏర్పాట్లు

**ధారూర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నాగసమందర్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్షగా నిలిచిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం పూర్తికావడంతో నేటి నుంచి మూడు రోజులపాటు పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు సర్వం సిద్ధం చేశారు. అదేవిధంగా గ్రామదేవత ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**దాతల సహకారంతో రూ.కోటి ఆలయ నిర్మాణం**

కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకున్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించాలనే సంకల్పంతో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు ముందడుగు వేశారు. దాతలు, భక్తుల సహకారంతో సుమారు రూ.కోటిపై వ్యయంతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. గ్రామ ప్రజల భాగస్వామ్యం, దాతల ఉదార సహకారంతో ఆలయాన్ని నూతన రూపంలో తీర్చిదిద్దారు. ఈ పునర్నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభించనుంది.

**మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు**

శనివారం నుంచి సోమవారం వరకు జరిగే మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అఖండ దీపారాధన, గంగా సేకరణ, నాంది సమారాధన, అంకురారోపణ, యాగశాల ప్రవేశం, పంచగవ్య ప్రాశనం, వాస్తుపూజ, క్షేత్రపాలక పూజ, నవగ్రహ పూజ, ప్రధాన కలశ స్థాపన, ప్రతిష్ఠా మూర్తుల ఊరేగింపు, జలాధివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రెండో రోజు ఆదివారం సుప్రభాత సేవ, ప్రతిష్ఠా మూర్తుల అభిషేకాలు, వివిధ దేవతా పూజలు, హవనాలు, ధాన్యాధివాసం, ఫలాధివాసం, పుష్పాధివాసం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజులపాటు రాత్రివేళల్లో ఇందోల్, ఈదులపల్లి, కుక్కింద, నాగసమందర్ గ్రామాల భజన బృందాల ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కీర్తనలు ఏర్పాటు చేశారు.

**సోమవారం ప్రాణప్రతిష్ఠ.. శివపార్వతుల కల్యాణం**

మూడో రోజు సోమవారం శ్రవణ నక్షత్రం, ధనుస్సు లగ్న శుభముహూర్తంలో మహానిష్ఠ ప్రభు చెన్న బసవ ప్రభు మహాస్వాముల చేతుల మీదుగా యంత్ర ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, మూర్తుల ప్రతిష్ఠ, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం సామూహిక హవనం, శివపార్వతుల కల్యాణం, పూర్ణాహుతి, మహాబలి, మహా మంగళహారతి, ఆశీర్వచనం కార్యక్రమాలు జరగనున్నాయి.

**గ్రామదేవత ఊరడమ్మకు ప్రత్యేక ఆలయం**

ఈ మహోత్సవాల్లో మరో ప్రత్యేక ఆకర్షణగా గ్రామదేవత ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన నిలవనుంది. గతంలో ఊరడమ్మ దేవతకు సంబంధించిన ఆనవాళ్లు ఉన్నప్పటికీ ప్రత్యేక ఆలయం, విగ్రహం లేకపోవడంతో గ్రామదేవతకు పూజలు నిర్వహించే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు ప్రత్యేక చొరవ తీసుకొని ఊరడమ్మ ఆలయ నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు చేశారు.



ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు సాయంత్రం నాభిశిల (బొడ్రాయి) వద్ద నుంచి ఊరడమ్మ దేవతకు బోనాల ఊరేగింపు నిర్వహించనున్నారు. రాత్రి నాటక భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**భక్తులకు అన్నదాన ఏర్పాట్లు**

మూడు రోజులపాటు జరిగే మహోత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నాగసమందర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు కోరారు.

# అధికార పార్టీ నేతల అండతో భూ కబ్జా యత్నం

## బాధితులకు న్యాయం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

## వికారాబాద్‌లో వివాదాస్పద స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి మద్దతు

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో భూ కబ్జా యత్నం జరుగుతోందని, కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పేరుతో బాధిత కుటుంబాన్ని బెదిరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. వివాదాస్పద స్థలాన్ని సందర్శించిన ఆయన బాధిత కుటుంబానికి అండగా నిలిచి, న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. సుమారు 18 సంవత్సరాల క్రితం అజ్మత్ కొనుగోలు చేసిన స్థలానికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, ఆ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బాధితుడు నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను పోలీసుల సమక్షంలో బలవంతంగా కూల్చివేశారని, కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన బోర్డుకు పెట్రోల్ పోసి నిప్పంటించారని పేర్కొన్నారు. అజ్మత్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, పొలం నుంచి దారి ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ బెదిరిస్తున్నారని మెతుకు ఆనంద్ ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం ఉందని చెబుతున్నప్పటికీ, 74 ఏళ్ల వృద్ధుడిని ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేద, సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని ఆయన అన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ, భూ వివాదంపై సమగ్ర విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం వ్యవహరించాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు.





# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హామీ

## కీలక పదవులు పొందిన జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఘన సన్మానం

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నూతన కార్యవర్గానికి నేతల అభినందనల వెల్లువ







**బషీరాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని పేర్కొన్నారు.శుక్రవారం తాండూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గంలో కీలక పదవులు పొందిన జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బషీరాబాద్ సాక్షి విలేకరి బి. నర్సిములు, కోశాధికారిగా ఎన్నికైన పి. వెంకట్‌రెడ్డి, కార్యదర్శి రాంచందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏబీఎన్ నర్సిములు, కార్యవర్గ సభ్యులు వెంకటేశం (వాసు), శాంతకుమార్, బాబర్, కే. నర్సిములను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు యూనియన్‌లో కీలక బాధ్యతలు లభించడం అభినందనీయమన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల ఐక్యతను కాపాడుతూ, వారి సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ తాజా మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ మధులత శ్రీనివాసచారి, సర్ కన్వీనర్ కరణం పురుషోత్తంరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు శోభారాణి, బషీరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగు, పెద్దేముల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లోంక నర్సిములు, ప్రభాకర్ గౌడ్ బషీరాబాద్ మండల రిపోర్టర్స్ వివిధ మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్య సేవలకు 'కేర్' ఆసుపత్రి

## 109 రోజుల పాటు ఉచిత ఓపీ సేవలు

## వికారాబాద్ లో స్పీకర్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా ప్రారంభం






**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎం 'కేర్' ఆసుపత్రిని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్య సభ్యులు డాక్టర్లు శ్రావణ కుమార్, ప్రదీప్ గౌడ్, వినోద్‌లను వికారాబాద్‌లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా 2027 జనవరి 31 వరకు 109 రోజుల పాటు ఉచిత ఓపీ సేవలు అందించనున్నట్లు యాజమాన్య సభ్యులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిలో క్యాజువాలిటీ, ఎక్స్‌రే తదితర విభాగాలను స్పీకర్, ఎమ్మెల్సీ, కౌన్సిలర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లావణ్య, మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, విడిడిఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్, శివారెడ్డిపేట, ధారూరు పీఏసీఎస్ చైర్మన్లు రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై షోకాజ్ నోటీసులు..!

## వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరిత





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలు, సౌకర్యాల లోపాలపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొత్తగడి గురుకుల పాఠశాల, వసతి గృహాలు, కుల్కచర్ల మండలం ముజాహిపుర మోడల్ స్కూల్, సాకేత్ నగర్, కొత్తగడి, కమలానగర్ ప్రాంతాల్లోని బీసీ సంక్షేమ వసతి గృహాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నివాస గదులు, పారిశుద్ధ్యం, తాగునీరు, ఆహారం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పలు లోపాలను గుర్తించి, మెరుగైన వసతి, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించిన సంబంధిత సంక్షేమ అధికారులకు జిల్లా కలెక్టర్ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత, విద్యాభివృద్ధి, బాలల హక్కుల పరిరక్షణకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సరిత స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఇన్‌చార్జి డీసీపీఓ శ్రీకాంత్, ఈఓ అంబికా, బాలల పరిరక్షణ, చైల్డ్‌లైన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు తన మద్దతు ఎల్లపుడు ఉంటుంది

## జిల్లా నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే





**తాండూరు నవంబర్ 13 ప్రజా జ్యోతి :-** జర్నలిస్టులకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్లుజె,ఐజెయు ) వికారాబాద్ జిల్లా తృతీయ మహాసభలలో తాండూరు నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులకు జిల్లా కమిటీలో స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. శుక్రవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా జర్నలిస్టుల నూతన కమిటీలో జిల్లా కోశాధికారిగా పెరుమాళ్ళ వెంకట్ రెడ్డి (దిశ), ఉపాధ్యక్షులుగా బి నర్సింలు (సాక్షి), సహాయ కార్యదర్శులుగా రామచందర్ (సూర్య), నర్సింలు (ఆంధ్రజ్యోతి), కార్యవర్గ సభ్యులుగా కే నర్సిములు (ప్రజా జ్యోతి ) కే శాంతయ్య (ఆంధ్రప్రభ),బాబర్ (ఇండియన్ క్రానికల్ ) లను ఎమ్మెల్యే సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గం నుండి ఎంతమంది జిల్లా కార్యవర్గంలో చోటు తగ్గించుకోవడం అభినందనీయమన్నారు. నిరంతరంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతూనే ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి, టియుడబ్ల్యూజే( ఐ జె యు ) జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి,తదితరులు ఉన్నారు.